## క్లుప్తంగా

### గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలి

మఠంపల్లి : మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు కృషిచేయాలని ఎంపీపీ పార్వతి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకిరాములు, ఎంఈఓ చత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఫ్యాన్లు, కుర్చీల బహూకరణ


గ్రంథాలయానికి ఫ్యాన్లు అందజేస్తున్న బీఎస్పీ నాయకుడు పిల్లుట్ల శ్రీనివాస్

కోదాడఅర్బన్ : పట్టణంలోని బాపూజీ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల సౌకర్యార్థం బీఎస్పీ నాయకు డు పిల్లుట్ల శ్రీనివాస్ గ్రంథాలయానికి బుధవారం లైట్లు, ఫ్యాన్లు, కుర్చీలు అందజేశారు. అడిగిన వెంటనే వారికి సదుపాయాలు కల్పించిన శ్రీనివాస్‌కు నిరుద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష

కోదాడ : వేసవిలో పట్టణానికి వివిధ పనులపై వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష తెలిపారు. బుధవారం కోదాడ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జానపద కళలు.. సంప్రదాయాలకు ప్రతీకలు

గరిడేపల్లి : జానపద కళలు సంప్రదాయాలకు ప్రతీకలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో కోలాటం నేర్చుకుంటున్న మహిళా బృందానికి ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ ఇచ్చిన రూ.7వేల ప్రోత్సాహాన్ని ఆయన బుధవారం వారికి అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చామకూరి అంజి, అనంతు కరుణాకర్‌గౌడ్, బత్తిని రాములు, రాంసైదులు, రేఖ శివ, రాకేష్, గౌతమ్, నాగరాజు, బుజ్జమ్మ, లక్ష్మి తదితరులున్నారు.

### విద్యార్థులకు 'మైహోం' ప్రోత్సాహకాలు

మేళ్లచెరువు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2022– 23 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమ వారు బుధవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మేళ్లచెరువు, రేవూరు, చింతలపాలెం, మఠంపల్లి, రఘునాధపాలెం, గుడిబండ, కందిబండ, తొగర్రాయి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.8000, ద్వితీయ స్థానంలో మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.6000, తృతీయ రూ.4000, సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో పరిశ్రమ జీఎం.నాగేశ్వరరావు, అడ్వైజర్ జగన్నాధరావు, శ్రీహరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సూపరింటెండెంట్‌గా డాక్టర్ నర్సింహ

కోదాడ : కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌గా అదే వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ నర్సింహ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సూపరిండెంట్‌గా ఉన్న డాక్టర్ రజని స్థానంలో ఆయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సహకారంతో పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటామని తెలిపారు. పట్టణ ప్రజలు వైద్యశాల సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ నర్సింహ

### ఉపాధి పనులపై సమావేశం

చిలుకూరు : గ్రామాల్లోని నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీఓ పాండు యాదవ్ సూచించారు. బుధవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులకు ఉపాధి హామీ పనులపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సరీల్లో మొక్కలను జాగ్రత్తగా పెంచాలని, నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ నిర్మల, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ అస్తవ్యస్తం

- శిథిలావస్థలో జిమ్ పరికరాలు
- చెత్తచెదారంతో పార్క్ పరిసరాలు
- ఎండిపోయిన మొక్కలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

కోదాడ : కోదాడ పట్టణంలో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో చెత్తకుప్పగా మారింది. జిమ్‌లో ఏర్పాటు చేసిన పరికరాలు శిథిలావస్థకు చేరాయి. మరమ్మతులు చేయించాలని జిమ్‌కు వస్తున్నవారు ఎన్ని విజ్ఞప్తులు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిమ్ స్థలంలో పలువురు చెత్తచెదారాన్ని వేస్తుండడం, రాత్రి సమయాల్లో మందుబాబులు తాగిపడేసిన బాటిళ్లతో జిమ్ ఆవరణ డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది.

**ఒక్కటి పనిచేస్తే ఒట్టు..**

పట్టణ పరిధిలోని గాంధీ పార్కులో మూడు సంవత్సరాల క్రితం ఐదు లక్షల రూపాయల మున్సిపాలిటీ నిధులతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. పనులు దక్కించుకున్న వారు నాసిరకంగా పనులు చేయడం ఒకటైతే.. దానిలో ఏర్పాటు చేసిన పరికరాలు కూడా అంతకుమించి నాసిరకంగా ఉన్నాయని పలువురు ఆనాడే అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ అధికారులు హడావుడిగా ఏర్పాటు చేశారు. ఆ సమయంలో కరోనా వ్యాప్తితో దాదాపు సంవత్సరం పాటు పార్క్‌కు తాళం వేశారు. కరోనా అనంతరం జిమ్ మళ్లీ తెరిచారు. అప్పటికే జిమ్ ఆవరణ పూర్తిగా పాడైపోగా అందులో ఏర్పాటు చేసిన పరికరాలు విరిగిపోయాయి. ఇక జిమ్‌కు వచ్చేవారు వాటికి తాళ్లు కట్టుకొని వాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.


చెత్తకుప్పను తలపిస్తున్న జిమ్

**ఎండిపోయిన మొక్కలు..**

కాగా, గాంధీ పార్కుముందు కొంత మంది డబ్బా కొట్లు ఏర్పాటు చేసుకొని పూల వ్యాపారం చేస్తున్నారు. పాడైపోయిన పూలను అక్కడే పడవేస్తుండంతో జిమ్ ఆవరణ మొత్తం చెత్తకుప్పగా మారింది. ఇక ఆ ప్రదేశాన్ని రోజువారిగా శుభ్రం చేసే నాథుడు కరువయ్యాడు. జిమ్‌లో ఏర్పాటు చేసిన పచ్చిక, మొక్కలు పూర్తిగా ఎండిపోయాయి. మున్సిపాలిటీ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ జిమ్ అధ్వానంగా ఉన్నా అధికారులు కనీసం దృష్టి సారించకపోవడంపై పట్టణవాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.


జిమ్ పరికరాలకు తాళ్లు కట్టి ఉపయోగిస్తున్న ప్రజలు

**పరిశీలించి చర్యలు తీసుకుంటాము**



జిమ్‌లో పరికరాలు పాడైనమాట వాస్తవమే. వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తయారు చేస్తాం. జిమ్ ఆవరణలో చెత్త చెదారం వేయకుండా చర్యలు తీసుకుంటాం. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటుతాం.

–మహేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్

# ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మేళ్లచెరువు : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు– మన బడి పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో పేద, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుందన్నారు.

**సహకార సంఘాల అభివృద్ధికి పెద్దపీట**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. మండలంలోని కందిబండ గ్రామంలో నాబార్డు నిధులు రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన గోదామును ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యం అయ్యాయని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక బలోపేతం చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీపీ కొట్టె పద్మసైదేశ్వరరావు, జెడ్పీటీసీ పద్మ గోవిందరెడ్డి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ఎంఈఓ సైదానాయక్, ఉపాధ్యాయులు, పీఏసీఎస్ చైర్మన్ రవిందర్‌రెడ్డి, సీఈఓ పవన్ కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

**కంటి సమస్యలు పరిష్కారం**

హుజూర్‌నగర్ : ప్రజల కంటి సమస్యలు తొలగించేందుకే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు మాధరాయినిగూడెంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, కౌన్సిలర్ గంగరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, అమర్‌నాథ్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


మేళ్లచెరువు : పీఏసీఎస్ గోదాము ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**చిరుధాన్యాల ఆహారం తీసుకోవాలి**

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ చిరుధాన్యాల ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మాధవరాయిగూడెంలో నిర్వహించిన పోషణ్ అభియాన్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం చిరుధాన్యాల వంటలను తిలకించి వాటి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, కౌన్సిలర్ గంగరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, అమర్‌నాథ్‌రెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# వార్షిక బడ్జెట్ రూ.19.71 కోట్లకు ఆమోదం


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ రూ.15.88 కోట్లను పాలకవర్గం ఆమోదించింది. మున్సిపాలిటీ ఆస్తి పన్నుల ద్వారా రూ.1.56 కోట్లు, పన్నేతర నిధుల ద్వారా రూ. 34 లక్షలు, టౌన్ ప్లానింగ్ ద్వారా 1.54 కోట్లు, ఇంజనీరింగ్ ద్వారా 27 లక్షలు, సిబ్బంది రుణాల ద్వారా 3 లక్షలు పారిశుద్ధ్యం విభాగం ద్వారా రూ.9 లక్షలు, ప్రభుత్వం నుంచి వచ్చే అంచనా ప్లానింగ్ నిధులు రూ.98 లక్షలు, నాన్ ప్లానింగ్ గ్రాంటు కింద 1.9 కోట్లు, ఇతర నిధులు రూ.13 కోట్లు మొత్తంగా 15.88 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించినట్లు చైర్మన్ తెలిపారు. 2023– 24 ఆర్థిక సంవత్సరానికి గానూ అంచన వ్యయం 19.71 కోట్లగా అంచన వేసినట్లు తెలిపారు. సిబ్బంది జీతాలు 1.17 కోట్లు, పారిశుద్ధ్యానికి రూ.89 లక్షలు, విద్యుత్ చార్జీల కింద రూ. 41 లక్షలు, హరితహారం కింద రూ.48 లక్షలు, టౌన్ ప్లానింగ్ కింద రూ.80 లక్షలు, విలీన ప్రాంతాలు, మురికివాడలు, మైనార్టీలకు రూ. 8 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నాగయ్య, షహనాజ్, బాషా, అలక సరిత, తాళ్లూరి సాయి, కె.సరిత, బి.లలిత, ప్రకాశ్, జితేందర్‌రెడ్డి, నాగవేణి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నేరేడుచర్ల : చిరుధాన్యాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు అన్నారు. బుధవారం స్థానిక టౌన్ హాల్‌లో జరిగిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, యశోద, పోషణ్ అభియన్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు తదితరులున్నారు.

మునగాల : పౌష్టికాహారం చిన్నారులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్యానికి మేలని ఎంపీపీ ఎలక బిందు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎంపీటీసీ ఎం.గురోజీ, ఏపీఎం నాగెల్లి నగేష్, ఏపీఎం(బీఎల్) ఎస్.చంద్రశేఖర్, సీసీ సత్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ అంజమ్మ, శ్రీలత, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**పోషక పదార్థాలు తీసుకోవాలి**

చిలుకూరు : గర్భిణులు, బాలింతలు పోషక విలువలు గల పదార్థాలను తీసుకోవాలని సర్పంచ్ కొడారు బాబు అన్నారు. బుధవారం చిలుకూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ తమ ఆహారంలో ప్రతిరోజు చిరుధాన్యాలను చేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్ కస్తూరి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం


నడిగూడెం : బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న గోవిందరావు

నడిగూడెం : విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బృందావనపురం గ్రామానికి చెందిన కంభంపాటి గోవిందరావు పరీక్ష సామాగ్రిని బుధవారం అందజేశారు. మాజీ సర్పంచ్ అనంతుల ఆంజనేయులు, కంభంపాటి నాగేశ్వరరావు, కంభంపాటి సత్యం, గడ్డం మల్లేష్, నాగరాజు, శ్రీనివాస్, శ్రీను, ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేకల భిక్షం జ్ఞాపకార్థం బుధవారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు మేకల వీరబాబు, మేకల గంగరాజు, ఉపాధ్యాయులు విజయ, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్వాతంత్ర్య సరమయోధుడు గడ్డం లక్ష్మీనర్సయ్య జ్ఞాపకార్థం పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదూరి పద్మ కోటయ్య, ఎంపీటీసీ విజయరవి, పార్థసారథి, పెండెం వీరస్వామి, బాలకృష్ణ, రాంమోహన్, భిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : విద్యార్థులు భయాన్ని విడిచి, పరీక్షలు శ్రద్ధగా రాయాలని బుక్ స్టాల్ నిర్వాహకుడు కాసర్ల సీతారామయ్య సూచించారు. బుధవారం మండలంలోని లింగగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హెచ్‌ఎం ఈ.కోటిరెడ్డితో కలిసి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎస్‌ఎంసీ చైర్మన్ ఎండీ ఖయ్రుద్దీన్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మరింత అభివృద్ధి చేద్దాం

కోదాడరూరల్ : రైతులు, పాలకవర్గాల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రవరం పీఏసీఎస్ మహాజన సభ సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ మూడు సంవత్సరాల పాలకవర్గ సమయంలో పంట రుణాలను రూ.3 కోట్ల నుంచి రూ.4.50 కోట్లకు, దీర్ఘకాలిక రుణాలను రూ.1.44కోట్ల నుంచి రూ.2.55 కోట్లకు పెంచినట్లు తెలిపారు. బీక్యాతండాలో వెయ్యి మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించేదుకు, వానాకాలం సీజన్ నుంచి రైతులకు విత్తనాలు అందించేందుకు తీర్మానించారు. సర్పంచ్‌లు వీరేపల్లి సుబ్బారావు, మస్తాన్, వైస్ చైర్మన్ సుభాష్‌రెడ్డి, సీఈఓ హుస్సేన్, డైరెక్టర్‌లు ఉన్నారు.

**సహకార సంఘం అభివృద్ధికి కృషి**

నడిగూడెం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కాగితరామచంద్రాపురం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురంలో నిర్వహించిన ఆ సంఘం మహాజన సభలో ఆయన మాట్లాడారు. సంఘంలో వార్షిక లావాదేవీలను చదివి వినిపించారు. రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు నాగిరెడ్డి లింగారెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, సీఈఓ శ్రీనివాస్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ వాజీద్‌అలీ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : బాల్యవివాహాలపై గ్రామాలలో అవగాహన కల్పించాలని తహసీల్దార్ వాజీద్ అలీ, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు వయస్సు గల యువతులకు సమస్యలు వచ్చినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ 10989కు తెలియజేయాలని చెప్పారు. బాలలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కృష్ణారెడ్డి చెప్పారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ సరిత, చైల్డ్ ప్రొటెక్షన్, చైల్డ్‌లైన్ సిబ్బంది సాయి త్రిలోక్, మల్లేష్, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ జ్యోతి, ఏపీఎం స్వరూప, కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పశు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మేళ్లచెరువు : పశు వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని రామాపురంలో జువారి సిమెంట్ పరిశ్రమ, సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జువారి పరిశ్రమ హెచ్‌ఆర్ హెడ్ పద్మసింగ్ పాటిల్, కంపెనీ లైజాన్ ఆఫీసర్ ఉగేంద్ర పిళ్లై, ఎంపీపీ పద్మ, మండల పశువైద్యాధికారిణి డాక్టర్ ఉషారాణి, సీడ్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ నాగబ్రహ్మచారి, డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి

మునగాల : మండలంలోని కలకోవలో సీపీఎం నాయకులు, కార్యకర్తల అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని బీఆర్‌ఎస్ మండల నాయకులు కోరారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మండవ వీరబాబు, చిర్రా శ్రీనివాస్, బస్సు శ్రీనివాస్, పనస వీరయ్య మాట్లాడారు. మంగళవారం రాత్రి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని గ్రామానికి చేరుకున్న బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త పనస సైదులుపై సీపీఎం నాయకులు, కార్యకర్తలు దాడి చేసి గాయపర్చారని ఆరోపించారు. ఈ మేరకు మునగాల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## క్రీడా సామగ్రి అందజేత


కలకోవలో ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని కలకోవలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన దొంతగాని ఫౌండేషన్ చైర్మన్ దొంతగాని అప్పారావు రూ.30వేల విలువ గల క్రీడా సామగ్రిని బుధవారం స్థానిక సర్పంచ్ కొంపెల్లి సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు గన్నా భవాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దాత దొంతగాని అప్పారావును సర్పంచ్, ఎంపీటీసీ పూలమాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన వెంకన్న, జెడ్పీ ఉన్నత పాఠశాల చైర్మన్ చిర్ర వెంకన్న, ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దొంతగాని సుధాకర్, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, గ్రామపెద్దలు కొంపెల్లి వీరబాబు, గన్నా నరసింహరావు, తిప్పని వీరయ్య, లింగయ్య, వీరయ్య, రవిబాబు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## బీజేపీవి మత రాజకీయాలు

హుజూర్‌నగర్ : సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే బీజేపీ హటావో దేశ్‌కీ బచావో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాలకూరి బాబు కోరారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మండల సీపీఐ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 14 నుంచి మే 16 వరకు సీపీఐ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, నాయకులు అనంత వీరబాబు, కందుల వెంకటేశం, పడగపాటి సైదిరెడ్డి, కనకయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బట్రాజులకు రాజకీయాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

కోదాడఅర్బన్ : బట్రాజు కులస్తులకు రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు విలాసకవి రామారాజు, జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి రఘురామరాజు, ప్రధాన కార్యదర్శి దనుమకొండ శేషంరాజు కోరారు. బుధవారం కోదాడలో జరిగిన ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 2న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర బట్రాజుల సంఘం ఎన్నికల్లో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శిగా సూర్యాపేటకు చెందిన డాక్టర్ శ్రీనివాసరాజును ఎన్నుకోవాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో ఆ సంఘం నాయకులు నాగరాజు, కృష్ణంరాజు, రామలింగరాజు, అంజమ్‌రాజు, నక్కనాగరాజు, జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె : బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. బుధవారం మండలంలోని సిరికొండ గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మండలంలో గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నిండి పాడి పంటలతో కలకళలాడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, రోడ్ల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల నాయకులు శీలం సైదులు, ఆరె లింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పానుగోటి నర్సింహారావు, నూకల శ్రీనివాసరెడ్డి, కొండపల్లి వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సమ్మేళనానికి ఎంపీపీ, జెడ్పీటీసీ దూరం..**

ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు కొందరు ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు హాజరుకాలేదు. గత కొన్ని నెలల నుంచి ఎమ్మెల్యే బొల్లంకు ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు మరికొంత మంది నాయకుల మధ్య సఖ్యత కుదరడం లేదు. దీంతో రాబోయే ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉండనుందని ప్రజలు భావిస్తున్నారు.


మోతె : సిరికొండలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

**శెట్టి లింగారావు సేవలు మరువలేనివి**

కోదాడరూరల్ : మండల పరిధిలోని కూచిపూడి మాజీ సర్పంచ్ శెట్టి లింగారావు గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన ఆయన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు, శెట్టి విజయభాస్కర్, సైదా, పూర్ణ, శేషయ్య, తదితరులు ఉన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

నడిగూడెం : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈఓ ఎండీ.నలీం షరీఫ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సేవ్ సాయిల్ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణం– భూతాపం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మల్లేష్, వాసికర్ల శేషుకుమార్, సేవ్ సాయిల్ సంస్థ ప్రతినిధులు సూర్యప్రకాష్, శరత్, వర్ష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కాగితరామచంద్రాపురంలో..**

మండల పరిధిలోని కాగితరామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు షేక్.ఇమామ్ సాహెబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


చిలుకూరు : డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

**ఘనంగా వీడ్కోలు సమావేశం**

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్స్ అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలో టీడీపీ 41వ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఖమ్మం క్రాస్ రోడ్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, నంబూరి సూర్యం మాట్లాడుతూ తెలుగు ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. టీడీపీ వ్యవస్థాపనతో నాడు ఉమ్మడి రాష్ట్రంలోని ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరిగిందని, టీడీపీ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబడ్డాయని తెలిపారు. టీడీపీలోని మరోవర్గం నాయకుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మరోచోట ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. అలాగే మండలంలోని కాపుగల్లులో పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉప్పగండ్ల శ్రీనివాస్, పిడతల శ్రీనివాసరావు, ఉన్నం హనుమంతరావు, జనపనేని కృష్ణారావు, వేమూరి సురేష్, సునీల్‌కుమార్, కొండా సోమయ్య, చాపల శ్రీను, గణేష్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, రేవంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


కోదాడలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

## సంక్షిప్త సమాచారం

**ఆర్డీఓ పరామర్శ**

హుజూర్‌నగర్ : స్థల వివాదంతో పురుగుల మందు తాగి పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మఠంపల్లి మండలం యాతవాకిళ్లకు చెందిన బుడిగ సుజాతను ఆర్డీఓ వెంకారెడ్డి బుధవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని సూపరింటిండెంట్ కరణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు ఉన్నారు.

**ఏఎంసీ నూతన చైర్‌పర్సన్‌కు సన్మానం**

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్ దొంతగాని లక్ష్మమ్మను బుధవారం స్థానిక కంఠమహేశ్వరస్వామి మందిరం వద్ద గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గౌడ సంఘం, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

**విద్యార్థుల చదువుకు సాయం**

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని దొండపాడు ఏహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరుగురు పేద విద్యార్థుల చదువుకు రూ.35 వేల ఫీజు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**సదరం ధ్రువీకరణ పత్రాలు అందజేత**

చిలుకూరు : మండలంలోని రామాపురం, చిలుకూరు, ఆచార్యులగూడెం గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నుంచి వచ్చిన సదరం ధ్రువీకరణ పత్రాలను బుధవారం మండల సమాఖ్య కార్యాలయంలో సీసీ గురుమూర్తి అందజేశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఈదర సత్యనారాయణకు నివాళి**

కోదాడఅర్బన్ : కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఈదర సత్యనారాయణ సంతాప సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు వక్కవంతుల నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు, పురప్రముఖులు పాల్గొన్నారు.